
నవభూమి
హైదరాబాద్
28 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:15
www.epaper.navabhoomi.in

# శ్రీ చైతన్య కళాశాలలో ఫుడ్ పాయిజన్?

- తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులు
- తల్లిదండ్రులను అనుమతించని యాజమాన్యం
- విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ ఆందోళనతో ఉద్రిక్తత

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 27:** శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ కావడంతో వంద మందికి పైగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కలుషిత ఆహారం వల్లనే విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తుండగా వైరల్ ఫీవర్ వల్లనే ఇబ్బందులు పడుతున్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు శుక్రవారం మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల శ్రీ చైతన్య అక్షర సిఓ క్యాంపస్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించాయి. ఎవరినీ లోపలికి అనుమతించక పోవడంతో కొంతమంది చొచ్చుకొని లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా సెక్యూరిటీ గార్డులు తోసివేయడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులను సైతం లోపలికి వెళ్లడానికి ప్రిన్సిపాల్ అనుమతించక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. జ్వరం, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాల వల్ల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నామని తమను ఇంటికి పంపించాలని విద్యార్థినులు వేడుకుంటూ కాగితంపై రాసి బయట ఉన్న మీడియా దృష్టికి తీసుకురావడం కలకలం రేపింది.


Sir
In our at Campus approx
200 members are suffering
from fever bodypains vomtings
they: our Campus principal
Dean decided not to allow
us to speak with our parents
they're not giving us mobile
they're not switching on coin
boxes
We need Sick holidays
for our sick people.

**జైలు జీవితం కంటే అధ్వాన్నం: విద్యార్థినుల తల్లిదండ్రుల ఆవేదన**



జైలులో ఉన్న ఖైదీల కంటే హాస్టల్ లో ఉన్న మా అమ్మాయిల పరిస్థితి దారుణంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను చూడడానికి కూడా ప్రిన్సిపాల్ అనుమతించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ లో కనీస సదుపాయాలు లేకపోవడం, భోజన వసతి జైలు తిండి కంటే దారుణంగా ఉండడంతో తమ పిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తల్లిదండ్రులు కన్నీరు పెట్టారు.

**అక్రమంగా నడుపుతున్న శ్రీ చైతన్య: పలు విద్యార్థి సంఘాల ధర్నా**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజీకి ఎలాంటి అనుమతి లేదని, భవనం కూడా అక్రమమేనని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాల అనుమతిని రద్దు చేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేశాయి.
వంద మందికి పైగా విద్యార్థినులు ఫుడ్ పాయిజన్, వైరల్ ఫీవర్ తో తీవ్ర అనారోగ్యానికి గురైనా కనీసం తల్లిదండ్రులను కూడా అనుమతించడం లేదని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జైలులో ఉన్న ఖైదీలకు సైతం మూలాఖత్ ఇస్తారని, శ్రీ చైతన్య అక్షర సీఓ క్యాంపస్ హాస్టల్ లోకి తల్లిదండ్రులకు కూడా అనుమతి ఇవ్వడం లేదని ఎస్టీవీఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.



ఏడాదికి మూడున్నర లక్షల పైగా ఫీజు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా



నిర్వహిస్తున్న ఈ కళాశాలను మూసివేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఏసీబీకి చిక్కిన వీఎం హెూం ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ ప్రభుదాస్




**సరూర్‌నగర్-నవభూమి:** సరూర్ నగర్ విక్టోరియా మెమోరి యల్ రెసిడెన్షియల్ హెూం పాఠశాల (వీఎం హెూం) ప్రిన్సిపల్ వి.ప్రభుదాస్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. వీఎం హెూం వసతి గృహంలో ఫుడ్ కాంట్రాక్టు సంబంధించి సదరు గుత్తేదారు నుంచి రూ.29 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో శుక్రవారం రూ.29 వేలు నగదు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. అధికారులు పాఠశాలలో శుక్రవారం రికార్డులను పరిశీలించారు. పట్టుబడిన ప్రభుదాస్‌ను నాంపల్లి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు.



# సీపీఆర్‌ని పాఠ్యాంశంగా చేర్చాలి: గవర్నర్

**సోమాజిగూడ-నవభూమి:** అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కాపాడే సీపీఆర్ శిక్షణ పొందితే ఆపాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడగలిగే ధైర్యం వస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.
కార్డియాక్ అరెస్టు వీక్, ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు, ఎలక్ట్రోఫిజియాలజిస్టు హయగ్రీవరావు ఆధ్వర్యంలోని రాజ్‌భవన్‌లో సిబ్బందికి సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ బొమ్మపై సీపీఆర్ సాధన చేశారు. కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డా.సంబిత్ సాహు, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.



## అలరించిన కృతిశెట్టి

**పీర్జాదిగూడ-నవభూమి** వస్త్రదుకాణం ప్రారంభించడమే కాదు.. నృత్యంతో అభిమానులను సినీనటి కృతిశెట్టి అలరించింది. పీర్జాదిగూడలో కాంచీపురం మంగళ గౌరి వస్త్ర దుకాణాన్ని సినీ నటి కృతిశెట్టి ప్రారంభించారు. డైరెక్టర్ కృష్ణమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన వస్త్ర దుకాణంలో ప్రత్యేక ఆఫర్లు ఉంటాయన్నారు.

# భగత్ సింగ్ కన్నకలను అసమానతలు లేని సమ సమాజానికై పోరాడుదాం

## డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి)** సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు . జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించడం జరిగిందని 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమం భగత్ సింగ్ పై ప్రభావం చూపించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛని రగిలించి స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ఉరికంబాని సైతం ముద్దాడుతూ ప్రాణాలు వదిలిన ధీరుడని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం సమసమాజ స్థాపన కోసం పేద ధనిక భేదం లేని సమాజం కోసం యువతి యువకులు పోరాడాలని విద్య వైద్యం ఉద్యోగ కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని దేశంలో సంపదను మొత్తం రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కరుణాకర్ శ్రీనివాస్ వంశీ నగేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి ఉద్యమ శిఖరం ఆచార్య లక్ష్మణ్ బాపూజీ

## 109వ జయంతి సందర్భంగా టియూఎఫ్ఐడిసి రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించిన చల్లా నరసింహ రెడ్డి, చైర్మన్ టియూఎఫ్ఐడిసి జిల్లా అధ్యక్షులు

**మహేశ్వరం-నవభూమి ప్రతినిధి:** చల్లా నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే పరితపించిన ఉద్యమ శిఖరం,బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రధాత ప్రజాస్వామిక వాది, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ నాయకుడు. ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి గొప్ప యోధుడు కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి అప్పటి నాయకులందరికీ ఎంతో స్ఫూర్తిని చ్చిన గొప్ప నాయకుడు ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజా సేవ కోసం తపించి, ప్రజా నాయకుడుగా పేరొందిన వ్యక్తీ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి , ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి,అందెకర్ జగదీష్ మాజీ కౌన్సిలర్ దివాకర్, టియూఎఫ్ఐడిసి సంస్థ అడ్మిన్ మేనేజర్ పాల్గుణ్ కుమార్, ఓ ఎస్ డి రమణ మూర్తి, రాజశేఖర్, అనిల్ కుమార్, విజయ్ అధికారులు పాల్గొన్నారు.



# కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు

- మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27, ( నవభూమి ప్రతినిధి) :** ఏ పార్టీ కైనా కార్యకర్తలే ప్రధానమని, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు శుక్రవారం ఏర్పాటు చేసిన పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆమె పలు పదవులు లభించిన వారికి పట్నం సునీత మహేందర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవులు వచ్చిన వారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని తద్వారా వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పదవులు రాని వారు సైతం నిరాశకు గురి కావద్దని త్వరలోనే అర్హులైన నేతలకు పదవులు ఇప్పించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పదవుల పొందిన వారికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఆ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు క్రింది స్థాయి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే అర్హులైన వారికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. 5 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన హామీలు సైతం ప్రభుత్వం పూర్తి చేయగలదని తెలిపారు ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టత కోసం కృషిచేసి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# పదవీ బాధ్యతలు స్వీకరించిన పుష్పారెడ్డి

- బండి రమేష్ సమక్షంలో అట్టహాసంగా పదవీ బాధ్యతలు
- భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే చెరువుల సంరక్షణ తప్పనిసరి
- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పుష్పారెడ్డి ని శుక్రవారం బండి రమేష్ సమక్షంలో అధికారి సత్యనారాయణచే భరత్ నగర్ కూరగాయల మార్కెట్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమితులైన వారు నిబంధనలకు కట్టుబడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే తప్ప ఏ ఒక్క నాయకుడి ప్రయోజనాల కోసం కాదన్నారు. భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే తప్పనిసరిగా చెరువుల సంరక్షణ తప్పనిసరి అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. హైడ్రా మీద నానాజీ చేసే నాయకులు తమ హయాంలోనే కుంటలు, నాళాలు కబ్జా కు గురయ్యాయని, మర్చిపోయి పేద ప్రజల పేరుతో వారిని రెచ్చగొట్టి వారి మాటలను దాక్కుంటున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సంపద సృష్టించడం, పేద ప్రజలకు పంచడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ప్రతిరోజు 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని, ఎవరూ నిరుత్సాహానికి గురికా వద్దన్నారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తాను 24 గంటలు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ పుష్ప రెడ్డి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కమిటీ డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణంతో సమానం : ఎంపీ ఈటల రాజేందర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 ( నవభూమి ప్రతినిధి)** బిజెపి జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపు సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నిర్వాహకుల పిలుపుమేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్న, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డితో పాటు పాల్గొని రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందించి శాలువాతో సత్కరించడం జరిగింది....

# కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** జగద్గిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ పరిధి లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్, మున్సిపల్ కమిషనర్



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ డి.సౌజన్య ,డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్దత కలిగిన రాజకీయవేత, స్వాతంత్ర సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, ఆర్.ఓ రమేష్, ఆర్.ఐ మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్, ప్రియాంక, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి

- నివాళులర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ రంగారావులు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27, (నవభూమి ప్రతినిధి) :** స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ని భావితరాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలో స్వాతంత్ర సమరయోధుడు రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాటం చేశారన్నారు. తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని, పదవి నా..ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలబడి తన పదవిని సైతం వదులుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్, వేముల ఆంజనేయులు, పర్వతాల సతీష్ కుమార్, కొండల్ రావు, ప్రవీణ్, విక్రమ్, రమేష్ రావు, రమణా రెడ్డి, రవీందర్ రావు, సాయి, బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జగన్, హరీష్, రవి, రాము, ఎల్లేష్, రవి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పరివాహక ప్రాంతంలో

# చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతా

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి–** మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని , త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐ కి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

**పురాతన బావులు దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు**

నగరంలో పురాతన మెట్ల బావు లను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది.

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందు కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకువచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.









## ప్రజలకు అందుబాటులో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నవభూమి ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, బస్తీలలో కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద వివిధ కాలనీలు బస్తీలకు చెందిన ప్రజలు సంక్షేమ సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని కలిసి రోడ్లు డ్రైనేజీలు వంటి సమస్యలపై పలు వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి బస్తీలలో మౌలిక సౌకర్యాలకు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు

## సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై సమావేశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెనూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

## అధైర్య పడకండి అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబరు 27-** తిరుమలయపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్నను వారి స్వగ్రామం జల్లేపల్లి లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి సంస్కృతి మంచిది కాదని పోలీసులు తమ విధులు న్యాయబద్దంగా నిర్వహించాలని అధికారం ఈరోజు ఉంటది రేపటి రోజున మా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అధికారులు తప్పకుండా గుర్తుంటారని అన్నారు పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని తాను అండగా ఉంటానని ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరికీ రాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికార పార్టీ నాయకులు గుర్తించాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించొద్దని కోరారు.

## గాంధీనగర్ పారిశ్రామికలో ఇఎస్ఐ డిస్ప నర్సరీ ఏర్పాటు చేయాలి

- ఏఐటియుసి నాయకులు స్వామి, శ్రీనివాస్,
- 4 వందల గజాలు స్థలాన్ని కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** బాలానగర్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పేజ్ -2 గాంధీనగర్ పారిశ్రామిక వాడలో 400 గజాల స్థలంలో ఉన్న ఒహర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూల్చిన స్థలంలో బోర్డులో ఉన్న కొందరు సభ్యులు మరికొందరితో కుమ్మక్కు అయి స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని , గతంలో పారిశ్రామిక వాడలో కార్మికుల ప్రయోజనార్థం మౌలిక సదుపాయాలు అయినటువంటి హాస్పిటల్ పార్క్ కు వదిలిన 9.5 ఎకరాల స్థలంలో అప్పటి చైర్మన్లు బోర్డ్ సభ్యులు అందరు కలిసి ప్లాట్ నెంబర్ 114 నుండి ప్లాట్ నెంబర్ 132, ఒక ప్రైవేటు కాలేజీ వారికి అప్పనంగా కేటాయించడం జరిగింది గాంధీనగర్ పారిశ్రామిక వాడలో సుమారు 20,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి శ్రీనివాస్ కుత్బుల్లాపూర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు వి హరినాధరావు పత్రికా ముఖంగా బాలానగర్ సి ఐ ఈ చైర్మన్ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ 400 గజాల స్థలము అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కార్మికుల అవసరాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము

## శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** శుక్ర వారం రోజున, ఉదయము 11:00 గంటలకు, కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయములో చైర్-పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ ఆద్వర్యములో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భముగా జయంతి వేడుకలను నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమములో శ్రీయుత గౌరవ చైర్-పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారు. వారి యొక్క ఆశయ అడుగు జాడల్లో మనము కూడా నడవాలని తెలిపారు. శ్రీ యస్. వెంకటేశం, మేనేజర్ మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. నిఖార్సయిన తెలంగాణ వాది అని కొనియాడరు. ఇట్టి కార్యక్రమములో శ్రీయుత గౌరవ చైర్-పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ గారు, శ్రీ కె.శ్రీహరి, మున్సిపాల్ కమిషనర్ గారు, గౌరవ వైస్ చైర్మన్ గారు, గౌరవ కౌన్సిల్ సభ్యులు గార్లు, కొ-ఆప్షన్ సభ్యులు గార్లు, శ్రీ యస్. వెంకటేశం, మేనేజర్ గారు, శ్రీ యస్.రాజు, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల కిచెన్‌లో తనిఖీలు

- అపరిశుభ్రంగా వంటశాల, పరిసరాలు
- ఫైర్ సేఫ్టీ లేదు.. ట్రేడ్ లైసెన్స్ తీసుకోలేదు..
- రూ.2 లక్షలు జరిమానా విధించిన జీహెచ్ఎంసీ


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

CHALLAN

BK No. 1066 S.No. 97

ORIGINAL / DUPLICATE / TRIPLICATE

Date: 27/9/24

...offence is compounded with an amount of Rs. 2,00,000/-

(Rupees Two lakhs Rupees only)

Name of the article / material placed / deposited:

For Commissioner

GHMC

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 27:** మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల కిచెన్ లో జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీ చేశారు. పలు అవకతవకలు బయటపడడంతో రూ.2 లక్షల జరిమానా విధించారు. జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ సర్కిల్-21 డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఏఎంఓహెచ్ డాక్టర్ కెఎస్ రవి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హృదయ, సిబ్బంది శుక్రవారం ఖానామెట్ సర్వే నంబర్ 11/21 లోని అయ్యప్ప సొసైటీలో గల ప్లాట్ నెంబర్ 123లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన వంటశాలలో తనిఖీలు చేశారు. కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, స్టిల్ట్ చాంబర్ ఏర్పాటు చేయకపోవడం, ఫైర్ సేఫ్టీ కూడా లేకపోవడం, చివరికి జిహెచ్ఎంసి నుండి ట్రేడ్ లైసెన్స్ కూడా తీసుకోకుండా అక్రమంగా నిర్వహించడాన్ని గుర్తించారు. హెచ్ఎంసి యాక్ట్-1955 ప్రకారం శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యానికి రెండు లక్షల రూపాయలు జరిమానా విధించారు.





# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలు, పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు




**ఖైరతాబాద్ సెప్టెంబర్ 27. (నవభూమి ప్రతినిది),** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలు టీఎన్జీవో యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) గృహకల్ప కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ కొమరం భీం జిల్లా వాంకాడి గ్రామంలో 25/09/1915 నాడు జన్మించారు. స్వాతంత్ర సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుండి ఎన్నిక ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త శ్రీ. కొండా లక్ష్మణ్ బాపూజీ. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్,సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి, ఏపీఆర్ఓ మొహమ్మద్ వాహీద్ మొహమ్మద్ ముస్తఫా షరీఫ్,మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# చార్మి బ్యూటీ హబ్ ఘనంగా ప్రారంభోత్సవం

## ముఖ్యఅతిథి బిగ్ బాస్ ఫేం, జూనియర్ ఆర్టిస్ట్ అశ్విని

**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్-** హయత్ నగర్ ప్రగతి నగర్ కాలనీ ప్లాట్ నెంబర్ 12 సి రోడ్ నెంబర్ వన్ ఏ లో అశ్విని బిగ్ బాస్ ఫ్రేమ్ చేతుల మీదుగా ఘనంగా శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న హయత్నగర్ లో ఇంత చక్కటి సెలూన్ ప్రారంభోత్సవం కావడం ఇక్కడి ప్రజలందరి అదృష్టం ఎంతో దూరం వెళ్లకుండా అందుబాటులోకి తీసుకువచ్చిన యాజమాన్యాన్ని అభినందించారు మీరు ఆర్థికంగా బలోపేతం కావాలని మనసారా కోరుకుంటున్నాను మేనేజ్మెంట్ కవిత మాట్లాడుతూ మా షాపు యొక్క ప్రత్యేకతలు హైడ్రా ఫేషియల్ మిడిల్ మేకప్ ఫేషియల్స్ హెయిర్ ట్రీట్మెంట్స్ పెడిక్యూర్ మనీ కేర్ మసాజ్ వాక్సింగ్ శారీ బాక్స్ ఫోల్డింగ్ మెహండి నైల్ ఆర్ట్ శిక్షణ ఉంటుంది స్త్రీలకు మాత్రమే షాపు యొక్క ప్రత్యేకతలు అందుబాటులో ఉన్నాయి ఈ కార్యక్రమం లో బందు మిత్రులు కాలనీ వాసులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు,





# సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు.
- అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




**వరంగల్, 27 సెప్టెంబరు (నవభూమి):** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సా౹౹ 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!
తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు.
ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.
జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

# మలబార్ గోల్డ్, డైమండ్స్,ఆర్టిస్ట్రీ- బ్రాండెడ్ జువలరీ షో

- మలబార్ గోల్డ్, డైమండ్స్,అనకాపల్లి 26 సెప్టెంబర్ నుండి 29 సెప్టెంబర్,

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 27( నవభూమి ప్రతినిధి), అనకాపల్లి** : మలబార్ గోల్డ్ డైమండ్స్ అనకాపల్లి షోరూంలో ప్రవేశపెడుతుంది "ఆరిస్ట్రీ" బ్రాండెడ్ జువలరీ సో" ఒక విశిష్ఠ ఆభరణాల ప్రదర్శన ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు జాతి రతాభరణాలను ప్రదరిస్తుంది. ఈ ఆభరణాలు అదితీయమైన కళానైపుణతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాతకతకి నిదర్శంగా నిలుస్తూ, ఈ షో యొక్క సందేశం ఎక్స్ పీరియన్స్ ఆర్ట్ బలపరుస్తాయి.ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు గౌరవ శాసనసభ్యులు శ్రీ లికొణతాల రామకృష్ణలి చే, వినియోగదారులు, శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆరిస్ట్రీ షోలో ప్రతేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్ వారి బ్రాందుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అనభ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా జాతిరతాభరణాల సముదాయం.ఎతీక్స్ హస్తకళా నైపుణతతో తయారైన ఆభరణాలు, జోల్ అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి. డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వక్తం చేసే ఆభరణాలు ఇంకా చినారుల కోసం "స్టారెట్" పిల్లల ఆభరణాలు సమకూరాదు. ఈ ప్రదర్శ మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ అనకాపల్లిలో 26 సెప్టెంబర్ నుండి 29 సెప్టెంబర్, 2024 వరకు నిరహించబడుతుంది. ధృవీకరించబడిన, బాధతాయుత మూలాల నుండి సేకరించిన వజ్రాలను ఉపయోగించి వజ్రాభరణాలను రూపొందించడంలో నమకం, పారదరకత నాణతకు మలబార్ గోల్డ్ డైమండ్స్ కట్టుబడి ఉంది. 28 దశల్లో నాణత పరీక్షలను నిర్వహించడం దాళ్ల, అతుత్తమ నాణత గల వజ్రాభరణాలను అందిస్తుంది 28. పాయింట్ల నాణత తనిఖీ నిరహించిన తరాత్ర ప్రతి ఆభరణం యొక్కసభత్రను అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తూ జి ఐ ఎ వి, ఐ జి ఐ ధృవపత్రాలను పొందుతుంది, మలబార్ జీవితకాల నిరక్షణ, ఏడాది పాటు ఉచిత బీమ బైబాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది.






మిరుమిట్లుగొలిపే వజ్రాభరణాల ప్రకాశాన్ని ప్రతి ఒకరికీ అందుబాటులో ఉంచడమే ధ్యేయంగా, ఆభరణం యొక్క మొత్తం బరువు. రాళ్ల బరువు తయారీ వయాన్నిసూచించే ధరల పట్టిక, ప్రతి ఆభరణంతో పాటు ఉంటుంది.మలబార్ గోల్డ్ డైమండ్ గురించి:విభిన్నవార సమేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క గిప్ కంపెనీ మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ నేడు 355కి పైగా షోరూములు, 14 హోల్‌సేల్ యూనిట్లు, కారాలయాలు, డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉనది. ప్రస్తుతం ప్రపంచ వాప్తంగా అతి పెద్ద జువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్కగ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్, 2023 రాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన

- కొంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్,

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27: (నవభూమి ప్రతినిధి)** శుక్ర వారం రోజున,ఉదయము 11:00 గంటలకు, కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో చైర్-పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆద్వర్యం.లో స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భముగా జయంతివేడుకలనునిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమములో చైర్-పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారు. వారి యొక్క ఆశయ అడుగు జాడల్లో మనం నడవాలని తెలిపారు. యస్. వెంకటేశం, మేనేజర్ మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. నిఖార్సయిన తెలంగాణ వాది అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమములో చైర్-పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ క.శ్రీహరి, మున్సిపాల్ కమిషనర్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు , కొ-ఆప్షన్ సభ్యులు గార్లు, యస్. వెంకటేశం, మేనేజర్ , యస్.రాజు, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు

## అణగారిన వర్గాల గొంతు కొండా బాపూజీ

### సీతక్క,పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** పోరాట యోధుడు పదవులను తృణప్రాయంగా వదిలేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి నివాళులు పుట్టడం మరణం కి మధ్య ఏ లక్ష్యం కోసం ఆశయం కోసం పని చేసారో అదే ముఖ్యం. జనం కోసం అవుట్టి జనం కోసం మరణిస్తే జన నాయకుడు అవుతారు. నిజాం కి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, పోలీసు కేసులు జైలు ,పదవులు త్యాగం చేసి తెలంగాణా కోసం పోరాడిన వ్యక్తి. తెలంగాణ నిజమైన బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ. దేశం కోసం మహనీయులు గాంధీజీ.. గాంధీజీ సిద్ధాంతాలు మార్గం గా ఎంచుకొని పోరాడారు. ఎమ్మెల్యే, మంత్రి ,డిప్యూటీ స్పీకర్ గా ఎన్నో పదవులు చేశారు. .అణగారిన వర్గాల గొంతుక బడుగు బలహీనవర్గాల కోసం పోరాడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ. వారి జయంతి అధికారికంగా నిర్వహించుకుంటున్నం.

## ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్,సోమశిల

**హైదరాబాద్, సెప్టెంబర్27, నవభూమి ప్రతినిధి-** 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ పర్యాటక గ్రామం "క్రాఫ్ట్స్" కేటగిరీలో నిర్మల్ జిల్లా నిర్మల్, "స్పిరిచ్యువల్ – వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామాలు ఎంపిక. నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "భారత ఉపరాష్ట్రపతి "జగ్దీప్ ధన్కడ్" ముఖ్య అతిధిగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం. అవార్డులు అందుకున్న నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్. పెంటయ్య. సోమశిల జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా.

## మలి దశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, తన ఆస్తులను దానం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** మలి దశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, తన ఆస్తులను దానం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అయిదు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు బాపూజీ అని ముఖ్యమంత్రి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. బహు భాషా కోవిదుడైన బాపూజీ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సమాజం సదా ఆయన సేవలను స్మరించుకునేందుకు వీలుగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు

## ఎంపీ వద్దిరాజు పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా నియామకం



**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా తిరిగి నియమితులయ్యారు, ఈ మేరకు పార్లమెంట్ గురువారం రాత్రి బులెటిన్ విడుదల చేసింది,పలు శాఖల స్థాయి సంఘాలకు సభ్యులను నియమిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు మొదటిసారి ఎన్నికైనప్పుడు కూడా ఇదే స్థాయి సంఘం సభ్యులుగా నియమితులయ్యారు, రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా నియమించిన విషయం విదితమేలి

## చర్చి గాగిల్లాపూర్‌లో రూ.15 లక్షలతో చేపట్టనున్న

# మంచినీటి, రోడ్ల పనులు ప్రారంభం

■ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, దుండగల్ మున్సిపాలిటీ చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో త్రాగునిటీ, రోడ్ల, ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూంల మరమత్తు 15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిచిన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , . గత కొన్ని సంవత్సరాల నుండి చర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసలు త్రాగునీరు, సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం బాత్రూంలు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలనివాసులు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండ్ నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డి తో బస్తీ వాసుల సమస్యలు చెప్పడంతో, ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయల తో నిధులు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం తాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. చర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ఎదురుకుంటుంన పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ తనతో చెప్పడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి, చర్చి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై. శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పద్మారావు, విజయ్, సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు. సమీర్ కాన్, ప్రభాకర్, రాజీవగాంధీ నగర్ సీనీయర్ నాయకులు సైయాద్ అబద్దుల్ రహేమాన్ అబద్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా లాలు, సైయాద్ యూసఫ్ యుదీన్, దుండిగల్ మహిళా జనరల్ సెక్రటరీ ఇర్ఫానా సుల్తానా, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## సీతారామ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి




**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** జలసౌద, ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్ నుండి ప్రచురుణార్థం సీతారామ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయాలి టెండర్ల ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలి భూసేకరణ అంశంలో అలసత్వం వలదు సాంకేతిక అనుమతుల విషయాలలో అధికారులు సమన్వయం చేసుకోవాలి పాలనాపరమైన అనుమతులలో వేగం పెంచాలి నిర్ణిత గడువు లోపు నిర్మాణాలు పూర్తి కావలి లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆగస్ట్ 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ కు చెందిన పంప్ హౌజ్ లను ప్రారంభించిన విషయం విదితమే. అందుకు సంబంధించిన టన్నెల్, కాలువల నిర్మాణాల పనుల పురోగతి పై శు క్రవారం రోజున జలసౌద లో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అనిల్ కుమార్,నాగేందర్ రావు లతో పాటు సీతారామ ప్రాజెక్ట్ సి.ఇ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా సి.ఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ అంశంపై అలసత్వం చేయవద్దని సూచించారు. అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియ ను పూర్తి చేసేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సాంకేతికాంశలలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణిత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

## నూతన మున్సిపాలిటీగా 'ఏదులాపురం'

■ ఈ మున్సిపాలిటీలో 12 గ్రామాలు విలీనం

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 27:** ఖమ్మం జిల్లాలో నూతన మున్సిపాలిటీగా 'ఏదులాపురం' ను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన మున్సిపాలిటీలో 12 గ్రామాలను విలీనం చేశారు. బారుగూడెం, గొల్ల గూడెం, ఏదులాపురం, చిన్న వెంకటగిరి, గుదిమల్ల, ముత్తగూడెం, పెద్ద తండా, రెడ్డిపల్లి (పల్లెగూడెం), పోలేపల్లి (పోలేపల్లి గ్రామపంచాయతీ లోని ఏడు కాలనీలు), గుర్రాలపాడు, మద్దులపల్లి, తెల్దార్ పల్లి గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీగా ఏర్పడిన విలీన గ్రామాల పరిధిలో 2011 సెన్సెస్ ప్రకారం 38,210 జనాభా ఉండగా, ప్రస్తుతం 58,647 జనాభా ఉంది. ఓటర్లు 43,574 మంది ఉన్నారు. స్క్వేర్ కిలోమీటర్ కు జనసాంద్రత 840.56 ఉన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ పరిధిలోని గ్రామపంచాయతీల ఏరియా 69.71 స్క్వేర్ కిలోమీటర్స్ లో విస్తరించి ఉంది. ప్రాపర్టీ టాక్స్ డిమాండ్ 58344529 లక్షలు గా నిర్ణయించారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 18937 గృహాలు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు 4849 ఉన్నాయి. వందరోజుల పని వినియోగించుకున్న కుటుంబాలు ఒకటిగా నిర్ధారించారు. వ్యవసాయ రంగంలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు 435 మంది ఉన్నారు. వ్యవసాయేతర రంగాలలో 617.59 మంది ఉన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన 12 గ్రామపంచాయతీల విస్తీర్ణం 17,2503. 07 ఎకరాలుగా అధికారులు నిర్ధారించారు. వ్యవసాయ భూముల విస్తీర్ణం 10,779 ఎకరాలు ఉండగా, అందులో 736.9 శాతం ఎకరాలు పంటలు పండించేందుకు యోగితగా ఉన్నట్టు తెలుస్తుంది. ఏదేమైనా నూతన మున్సిపాలిటీ ఏర్పాటు పట్ల మండల ప్రజల నుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 : (నవభూమి ప్రతినిధి)** స్వా,తంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో దత్తాత్రేయ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారులి ఆ మహానీయుడికి నివాళులు అర్పించారు. అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలి కొండా లక్ష్మణ్ బాపూజీ కూడా పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్, రషీద్, రవీందర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రామకృష్ణ, భరత్, మురళి, శ్యామ్, మహిళా నాయకురాలు కౌసల్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీనేతకు ఘన సన్మానం





**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** శుక్రవారం రోజున గాంధీభవన్లో టీపీసీసీ నూతనంగా ఎన్నుకోబడిన బొమ్మల మహేష్ కుమార్ గౌడ్ కి మర్యాదపూర్వకంగా రామావత్ జగన్ లాల్ మాజీ ఎస్టీ సెల్ చైర్మన్ బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది టీపీసీసీ బొమ్మల మహేష్ కుమార్ గౌడ్ తో అనేక విషయాల మీద మాట్లాడడం జరిగింది వారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకునికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలియజేయండి వారితో పాటు ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ కే గాంధీ నాయక్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి చందు నాయక్ రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ నాయక్ సురేష్ నాయక్ ఎం పాల్గొన్నారు

# భగత్ సింగ్ కన్నకలను నిజాం చేయాలి

■ **సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి)** భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య. ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు వివిధ పాఠశాలల విద్యార్థులు స్వచ్చందంగా పోటీలలో పాల్గొని జయప్రదం చేశారు. భగత్ సింగ్ చిన్నపుడే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని,అనేక దేశాల్లో జరిగిన అంశాలను చదివి పోరాటంలో యువకులు పాల్గొనాలని యువకుల కోసం నౌ జవాన్ భారత్ సభ ను ఏర్పాటు చేశారని, అంతే కాకుండా అజాద్ స్థాపించిన హిందూస్తాన్ రిపబ్లిక్ అసోసియేషన్ లో చేరి దానిని హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసిషన్ మార్చి ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ద్వారానే ప్రజలు సమాన హక్కులు పొందుతారని ఘడంగా విశ్వాసించరాని పిల్లల స్పీచ్ లో తెలియచేశారు. క్షమాభిక్ష అడిగితే ఉరిశిక్ష రద్దు అయేదని కానీ నా ప్రాణం కన్న స్వాతంత్రమే ప్రదానం అని చెప్పి ఉరిశిక్షను స్వేచ్ఛగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన మహానుభావుడు భగత్ సింగ్ అని కొనియాడారు. చివరి కోరిక లో లెనిన్ రాసిన పుస్తకం చదవాలని చెప్పి సోషలిస్టు రాజ్యం కోసం పరితపించిన వ్యక్తి, కోట్లాది మంది ప్రజలు బాధతో ఉంటే దేవుడు ఏమి చేస్తున్నాడని ప్రశ్నించి నాస్తికుడిని ఎలా అయ్యాను అనే పుస్తకాన్ని రచించాడని అన్నారు. నాడు క్షమాభిక్ష కోరి స్వాతంత్రోద్యమంలో ఉన్నపటికి స్వంతంత్రోద్యమంలో పాల్గొనకుండా భారతీయులు బ్రిటిష్ సైన్యంలో చేరమని ఉచిత సలహాలు ఇచ్చిన ఆర్ ఎస్ ఎస్ నాయకుడు సావర్కర్ ను పొగిడే వాళ్లు భగత్ సింగ్ నిజ చరిత్రను తెలుసుకొని బలహీనుల చరిత్రను కాకుండా భగత్ సింగ్ చరిత్రను చెప్పడం వల్లే దేశభక్తులు తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,కార్యవర్గ సభ్యులు వెంకటేష్,రాములు,సహాదేవ్ రెడ్డి,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షుడు బాబు,ఇమామ్ ల తో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి బాపూజీకి నివాళి







**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు బీసీల సంక్షేమం, సముద్ధరణకు తమిళనాడులో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు చెన్నైలో పర్యటిస్తున్న భారత రాష్ట్ర సమితికి చెందిన బీసీ నాయకుల బృందం శుక్రవారం దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా తెలంగాణ సమాజానికి,బడుగు బలహీన వర్గాలకు బాపూజీ చేసిన సేవల్ని,త్యాగాలను స్మరించుకున్నారు ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,మండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్, శుభప్రద పటేల్, కిశోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,డాక్టర్ చెరుకు సుధాకర్,దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,రవీందర్ సింగ్,తుల ఉమ,వొడపల్లి మాధవ్,ఆలకుంట హరి తదితర ప్రముఖులతో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు అదేవిధంగా తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,ఆ రాష్ట్రానికి చెందిన పలువురు బీసీ ప్రముఖులతో సమావేశమై అక్కడ అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి చర్చించారు

# సైబర్ టవర్స్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

■ **రోడ్డు విస్తరణ పనులు చేపట్టడానికి చర్యలు**



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 27:** సైబర్ టవర్స్ రోడ్డులోని పలు ఆక్రమణలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు. చందానగర్ సర్కిల్-21 పరిధిలోని ఖానామెట్ ప్రాంతంలో గల యశోద హాస్పిటల్ ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, డబ్బాలు, ఇతర ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు శుక్రవారం జెసిబితో తొలగించారు. సైబర్ టవర్స్-జేఎన్టీయూ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆక్రమణల తొలగింపు చర్యలు



చేపట్టారు. చందానగర్ సర్కిల్ పరిధిలో రోడ్డు ఆక్రమణలను స్వచ్ఛందంగా తీసివేయాలని ఆక్రమణదారులకు డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి సూచించారు. రోడ్లను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 (నవభూమి ప్రతినిధి)** ప్ర,జా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ లో శంబీపూర్ రాజ్ ను కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.





# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** అశోక్ నగర్ లోని ఆచార్య కొండా లక్ష్మణ్ మార్గ్ జల దృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బాపూజీ త్యాగాలు, సేవలు స్మరిస్తూ ఆయనకు ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులుతదితరులు పాల్గొన్నారు







## మాజీ కేంద్రమంత్రి జి వెంకటస్వామి పదో వర్ధంతి

# వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలి

■ **రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , సెప్టెంబర్ 27 :** రాజకీయాల్లో కురువృద్ధుడు కేంద్ర మాజీ మంత్రి అందరూ ఆప్యాయంగా కాక గా పిలుచుకునే గుడిసెల వెంకటస్వామి అలియాస్ గడ్డం వెంకటస్వామి పదవ వర్ధంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యుక్త వయసులో కాంగ్రెస్లో చేరిన గడ్డం వెంకటస్వామి యువజన కాంగ్రెస్ నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . హైదరాబాద్ నిజాం స్టేట్ కు స్వాతంత్రం రాక ముందు నుండి స్వతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఆయన నిర్విరామంగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు . నెహ్రూ క్యాబినెట్ , ఇందిరాగాంధీ , రాజీవ్ గాంధీ , పీవీ నరసింహారావు ప్రభుత్వాలలో కేంద్ర మంత్రిగా సేవలందించారు . రాష్ట్రంలో కూడా కార్మిక ఉపాధి శాఖ పౌరసరఫరాల మంత్రిగా సేవలందించారు . కాంగ్రెస్ పార్టీలో కూడా పిసిసి అధ్యక్షునిగా , భారతదేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా , సిడబ్ల్యుసి సభ్యునిగా ఇంకా ఇతర వివిధ హోదాల్లో ఆయన శివాల అందించారు . ఆయన నిర్వహించిన ప్రతి శాఖలో తన ప్రత్యేకతను చాటుకున్నారు . రాష్ట్రంలో పౌరసపలా శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు పేదలకు బియ్యంతో పాటు చక్కెర ఇతర వస్తువులు కూడా పంపిణీ చేయడానికి ప్రారంభించారు . కేంద్రమ కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల కోసం ఈపీఎఫ్ పెన్షన్ ప్రారంభించారు. ప్రధానంగా హైదరాబాదు నగరంలో పేదలకు గుడిసెలు వేయించాడు దీంతో ఆయన పేరు గుడిసెల వెంకటస్వామిగా నామకరణమైంది . మరోవైపు హైదరాబాద్ శివారులో కొత్తగా ఏర్పాటు అయిన రకరకాల కంపెనీలకు ఐ ఎన్ టి యు సి నాయకునిగా కార్మిక నాయకునిగా పేదల పక్షాన నిరసన నాయకుడు గా పేరు పొందారు . ఆయన ప్రాతినిధ్యం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

ORDER:

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

Copy to:

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER



వహిస్తున్న పెద్దపల్లి నియోజకవర్గంలో మంచిర్యాల బెల్లంపల్లి పట్టణాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి ఆధునీకరణకు కృషి చేశారు. బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మొదటిసారి బోనస్ నాయన ప్రకటించారు . రామగుండం ఫర్టిలైజర్ కంపెనీ తిరిగి పునరుద్ధరించడానికి ఎంతో కృషి చేశారు . తెలంగాణలో తొలి దశ మలిదశ ఉద్యమాలు ప్రత్యేక భూమిక పోషించారు. 1969 లో ముషీరాబాద్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో గాయపడ్డారు . ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడుతున్న సమయంలో జైలుకు సైతం వెళ్లారు . కాంగ్రెస్సు ఒక దశలో కాదని టీపీఎస్ లో చేరి శాసనసభ్యులకు కూడా గెలిచారు. శాసన సభ్యునిగా , పార్లమెంట్ సభ్యునిగా , రాష్ట్ర కేంద్ర మంత్రిగా , వివిధ హోదాలో పార్టీకి సేవలు అందించినందుకు గాను గౌరవార్థం ఆయన చేసిన సేవలు ఎన్నో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం . అక్టోబర్ ఐదు న జన్మదినం తో పాటు 22 డిసెంబర్ వర్ధంతిని కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది .

## బహదూర్ పల్లిలో అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు,

# పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

■ **మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు వినతి పత్రం అందజేసిన నాయకులు**

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికంగా అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, స్థానిక ప్రజలకు కేటాయింపులు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను ఈరోజు షాపూర్ నగర్ లోని నివాసంలో స్థానిక నాయకులు, దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, పేదలకు ఒక బ్లాకు - 120 ఇండ్లు కేటాయిస్తామని గత ప్రభుత్వ నాయకులు అధికారులు హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు వారు అమలు చేయలేదని, ఇప్పటికీ ఒక బ్లాకు ఖాళీగా ఉందని మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ , ఈ విషయాన్నీ గౌరవ జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , జిల్లా కలెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్



రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అర్హులైన పేదలకు న్యాయం జరగలేదని దానిపై విచారణ జరిపిస్తామని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాదు యాదవ్, దళిత సంఘాల నాయకులు మహేందర్, రాహుల్, నర్సింగరావు, బిక్షపతి, శ్రీరాములు, ఈశ్వర్, ప్రభు, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

■ **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీల సేవలు ప్రశంసనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పోషన్ అభియాన్-పోషణ మాసం కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపంతో ఎదుగుదలలేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు, మాత శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార



ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు మేనేజర్ సురేష్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితా నుంచి ప్రైవేట్ భూములను తొలగించాలి


## 168 ప్రతి సర్వే నెంబర్ 41గుంటల చొప్పున నిషేధం జాబితాలో పెట్టడం చుట్ట విరుద్ధం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:**(నవభూమి ప్రతినిధి) కుత్బుల్లాపూర్ లోని సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఉత్తర్వులు అంటూ దాదాపు 168 ప్రతి సర్వే నెంబర్లలో41 గుంటల చొప్పున నిషేధిత జాబితాలో పెట్టడం చట్ట విరుద్ధమంటూ గెజిట్ నోటిఫికేషన్ లేకుండ, సర్వే నెంబర్లు ఎన్ని వాటి విస్తీర్ణం ఎంతో రెవెన్యూ అధికారుల నుండి సరైన సమాచారం లేకుండా వక్ఫ్ బోర్డ్ రిజిస్టర్ వచ్చిన ఉత్తర్వులంటూ 172 ఎకరాల నందు అమ్మకాలు కొనుగోలు నిషేధించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే నిషేధిత జాబితా లోని ప్రవేటు భూములను తొలగించాలని కోరడం జరిగింది. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,10-15 రోజుల పరిధిలోని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.










# చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి

## జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. జెడ్పీ సిఇఓ

**ఖమ్మం/నేలకొండపల్లి, నవభూమి,సెప్టెంబర్ 27:** విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూప సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్, అందెల

- కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి - చేవెళ్ల ఎంపీ కెవిఆర్
- ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీరాములు అందెల

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గాయత్రీ నగర్ జిల్లెలగూడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం వారు ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు అతను ఒక్కడేనని మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజని అన్నారు అదేవిధంగా శ్రీరాములు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించారని,తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగదనుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు గోవర్ధన్ రెడ్డి, కరుణానిధి, శ్రవణ్ కుమార్, ఇంద్రావతి రవి నాయక్, అనిత ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, తిరుపతి రెడ్డి, రవి నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, గడ్డం జగన్, విక్కీ సాగర్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, నిఖిల్ సింగ్, పద్మశాలి కుటుంబ సభ్యులు, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు









# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కోసం కృషి

- మోతె వెంకట్ రెడ్డి





**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి:** అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇళ్ల స్థలాలు మంజూరి అయ్యే విధంగ కృషి చేయనున్నట్లు టియుడబ్ల్యూజే , (ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గంకు సంబంధించిన జర్నలిస్టుల సమావేశం ఆనంద్‌బాగ్ అంబేద్కర్ చౌరస్తాలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి మోతే వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వంకు ఉందని, దీనికోసం ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో కనీసం ఐదేళ్లు గా పని చేసిన అనుభవం ఉన్న జర్నలిస్టుల నుండి సమాచారం సేకరించేందుకు నియోజక వర్గాల వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెంకట్ రెడ్డి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బాలరాజు, వెంకట్రామ్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడ జర్నలిస్టులకు ప్రత్యేక జీ.వో క్రింద ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రాలేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం వచ్చే విధంగా కృషి చేయటం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఏదో ఒక్క చోటు మాత్రమే దరఖాస్తును అందజేయాలని, సొసైటిలో ఉన్నట్లైతే వాటి నుండి ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు శనివారం సాయంత్రం లోపు దరఖాస్తు ఫారాలను పూర్తి అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే గ్రామీణ విలేఖర్ల సంక్షేమ కమిటి రాష్ట్ర సభ్యులు ఎన్.బాలరాజు, జిల్లా కోశాధికారి భిక్షపతి, భాస్కర్ రెడ్డి, రాములు, వెంకటేష్, పాత్రికేయులు వై.విశాల్ యాదవ్, గోన సన్నెల్ రెడ్డి, మోహన్ రావు, రాయుడు, లవ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, రమణారెడ్డి, రవి యాదవ్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి





పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి- నూతన సీసీ రోడ్డు పనులను బొల్లారం చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ప్రారంభించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోలో 16, 17వ వార్డులో మున్సిపల్ నిధులు 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు,స్థానిక వార్డు కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి, వి. హనుమంత్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, కాంట్రాక్టర్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపుజీ ఆశయ సాధనకై కృషిచేయాలి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి) కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కై కృషిచేయాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పూల మాల వేసి ఘనంగానివాళు లుఅర్పించారు.సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్, శ్రీనివాస్ యాదవ్, కమలాకర్,ముసాఖాన్, వెంకటేష్, లక్ష్మణ్, శేఖర్,నవీన్, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో పొంగులేటిని ఎదుర్కోలేకనే ఈడి దాడులు

## పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ విమర్శ

పాల్వంచ సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి: ప్రజా క్షేత్రంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ ఎదుర్కోలేకనే ఈడి రూపంలో మోడీ దాడి చేయించడం సిగ్గుచేటని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. ప్రజా నాయకుడు, పేదల పక్షపాతి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజాదారణ చూసి, దాడులు చేయించటం హేయమైన చర్య అన్నారు. కేంద్ర పెద్దలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రజల నుంచి దూరం చేయడం సాధ్యతరం కాదని మచ్చలేని నాయకుడు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల నుంచి ఒక్క బిజెపి నాయకుని పై ఈడి దాడులు జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజానాయకుల పై ఈడి దాడులు చేపించడం, అసత్య ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని, అందుకు ఉదాహరణ ఉద్యమ నాయకుడు జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అని అన్నారు. ఎన్ని ఈడి దాడులు జరిగినా పొంగులేటి ప్రతిష్టకు భంగం కలగదని అన్నారు.

# వండర్ లాలో సందర్శకులకు సరికొత్త అనుభూతి

- ప్రముఖ సినిమా నటుడు నాగచైతన్య అక్కినేని
- వండర్ లాలో వాటర్ రైడ్లను ప్రారంభించిన చైతన్య

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 (నవభూమి ప్రతినిధి): ఉత్తేజకరమైన సరికొత్త వాటర్ రైడ్లతో సందర్శకులకు ఒక గొప్ప అనుభూతిని అందించడానికి సిద్ధమైన వండర్ లా హైదరాబాద్ యాజమాన్యాన్ని ప్రముఖ సినీమా నటుడు నాగచైతన్య అక్కినేని అభినందించారు. వండర్ లా వాటర్ పార్క్ లో ఆయన శుక్రవారం సందడి చేశారు. కొంగర రావిరాల లోని వండర్ లా అమ్యూజ్ మెంట్ పార్క్ లో వండర్ హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె చిట్టిలపిల్లితో కలిసి రెండు వాటర్ రైడ్స్ ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా నాగ చైతన్య మాట్లాడుతూ తీరిక లేని బిజీ జీవితాన్ని గడుపుతున్న నగర ప్రజలకు అమ్యూజ్ మెంట్ పార్క్ అందిస్తున్న ఆటవిడుపులను కొనియాడారు. వండర్ హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె చిట్టిలపిల్లి మాట్లాడుతూ భారతదేశపు అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చెయిన్ గా ఉన్న వెండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఎల్లప్పుడూ సరికొత్త అనుభూతులను నగర ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. టర్కీ నుండి దిగుమతి చేసిన ఉల్లాసం రేకెత్తించే రెండు వాటర్ రైడ్లను పరిచయం చేయడం ద్వారా, సందర్శకుల అనుభవాన్ని సంవృద్ధం చేయడానికి వండర్ లా యాజమాన్యం కట్టుబడి ఉన్నదని తెలిపారు. సందర్శకులకు వినోదం, ఉత్సాహంతో పాటు ఒక మరపురాని అనుభూతిని ప్రతిఒక్కరూ సంపూర్ణంగా ఆనందించే ఒక పర్యావరణాన్ని సృష్టించడమనే వండర్ లా నిబద్ధతను గుర్తు చేస్తుందని వివరించారు.










# కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- అవినీతి ఆస్కారం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్జీటి కేసు తదితర అంశాలు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా
- కరీంనగర్ స్మార్ట్ సిటీపై సమీక్షా సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కమిటీ పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి- కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో మొత్తం 47 పనులు ప్రారంభించగా 25 పనులు పూర్తయ్యాయనీ ,మరొక 20 పనులు ప్రస్తుతం వర్క్స్ నడుస్తున్నాయని, రెండు పనులు ప్రారంభం కాలేదని కరీంనగర్ మున్సిపల్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్మార్ట్ సిటీలో ఇప్పటికే పూర్తైన ,ప్రస్తుతం నడుస్తున్న పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సలహాలు సూచనలు చేశారు.ఇప్పటికే అంబేద్కర్ స్టేడియంలో చేపట్టిన పెండింగ్ పనులు నెలరోజుల్లోపు పూర్తి చేయాలని డెడ్లైన్ విధించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో 27 స్కూల్ లు డెవలప్మెంట్ చేయగా అందులో ఎన్ని పూర్తయ్యాయి..డెవలప్మెంట్ లో భాగంగా చేసిన అభివృద్ధి మౌలిక వసతులు ఏం చేశారని ఆరా తీశారు. స్మార్ట్ సిటీ లో భాగంగా పూర్తైన స్కూల్ లు ఇతర పనులను త్వరలోనే ప్రారంభించికోవడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్మార్ట్ సిటీ లో భాగంగా అభివృద్ధి చేసుకున్న సర్కస్ గ్రౌండ్ నగర ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడుతుంది దాని మెయిన్టనేన్స్ కి వస్తున్న ఆదాయం తదితర వాటిపై ఆరా తీశారు.ఈ లెర్నింగ్ స్మార్ట్ క్లాస్ రూం ల గురించి అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో అభివృద్ధి చేస్తున్న జంక్షన్ లు ఓల్డ్ పవర్ హౌజ్ జంక్షన్ ,హెచ్ కెఆర్ జంక్షన్ ,సదా శివపల్లి జంక్షన్ , తెలంగాణ చౌక్ తదితర వాటిపై ప్రొజెక్టర్ ద్వారా వీక్షించారు. కొన్ని జంక్షన్ లకు అనుమతి లేకుండా ఇష్టారీతిన అంచనా విలువ పెంచారని వాటి వివరాలు సేకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ ను ఆదేశించారు. నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ విషయంలో పీఏంసీ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సరైన విధానాలు పాటించకపోవడం వల్లే డంపింగ్ యార్డ్ మంటలు అంటుకొని కరీంనగర్ పట్టణం పొగ భారిన పడుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ పై ఏం చేస్తే బాగుంటదన్న దానిపై అధికారుల తో చర్చించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా రోడ్ల పై వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు ఏబీడీ ప్రాంతాలు లేబర్ అడ్డా రోడ్ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు పై చేసిన దానిపై ఆరా తీశారు. కరీంనగర్ లో నిర్మించిన కమాండ్ కంట్రోల్ లో సిటీ నుండి అనుసంధానం పై అయినా కెమెరా లు ఎన్ని ..ఎన్ని ప్రాంతాల్లో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. వైఫ్ హాట్ స్పాట్ ప్రాంతాలు ఎన్ని ఏర్పాటు చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కాలేజీ లో ఏర్పాటు చేసిన వర్షపు నీటి ఇంకుడు గుంతల పనితీరు అందులో ఉపయోగిస్తున్న మెటీరియల్ ,ఎన్ని నీళ్ళు లోపలికి వెళ్తుంది తదితర వివరాలు ఆరా తీశారు. ధోభీఘట్ పెండింగ్ ఎలక్ట్రిక్ కనెక్షన్ లపై సూచనలు చేశారు. ప్రస్తుతం నడుస్తున్న పనుల్లో క్వాలిటీ %డ% క్వాంటిటీ మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్జీటి కేసుపై డిసెంబర్ వరకు ఉండడంతో దానిపై ఏం చేస్తే బాగుంటదని అధికారులతో చర్చించారు. ప్రస్తుతం కడుతున్న కట్టడాలు త్వరలోనే విజిట్ చేస్తానని ఎక్కడ నిర్లక్ష్యం కనిపించిన సహించేది లేదని హెచ్చరించారు. మానేరు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లో మంజూరైన నిధులు ఇప్పటి వరకు చేసిన పనులు ఇంకా చేయాల్సినవి బ్యూటిఫికేషన్ తదితర వాటిపై ఆరా తీశారు.రైలింగ్ ,ల్యాండ్ స్కేపింగ్ ,మ్యూజికల్ పార్క్ తదితర యానిమేషన్ చిత్రాలను చూశారు.మానేరు రివర్స్ ఫ్రంట్ డెవలప్మెంట్ లో కేబుల్ బ్రిడ్జి బయట వరకు ఉండే నీటి నిల్వ తదితర వాటిపై సూచనలు చేశారు.సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మున్సిపల్ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక , కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్పెయ్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , ఇరిగేషన్ ,టూరిజం ,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, మునిసిపల్ కమీషనర్ డి. సౌజన్య ల పర్యవేక్షణలో నిజాంపేట్ మునిసిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా 2024 భాగంగా మమత హాస్పిటల్ – డాక్టర్ సరళ హెూమియో క్లినిక్ వారు మున్సిపల్ మహిళా కార్మికులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ స్థలాల నుంచి వొచ్చిన మమత హాస్పిటల్ డాక్టర్లు రష్మీ, విపంచి, ప్రీతీ, సాయి పూజిత, డాక్టర్ సరళ హెూమియో క్లినిక్ డాక్టర్లు ఎమ్. విజయలక్ష్మి, సరళ కుమారి హాజరై ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి పారిశుధ్య కార్మికులకు అవసరమైన మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మమత హాస్పిటల్ సీఈవో శ్రీవిద్య, మేనేజర్ ఆంజనేయులు, మునిసిపల్ అధికారులు ఎస్. ఈ సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రార్థబ్ సింగ్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.














# తెలంగాణ వాధి కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్









**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన శాసన సభ్యత్వాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన నిఖార్సైన తెలంగాణ వాధి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. వారి సేవలను తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదన్నారు. అంతేకాక చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాంతం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పల్లె దత్తాత్రేయ, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రఘునందన్, బేతి గోపాల్, జల్దా లక్ష్మీనాథ్, రాములు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు బాబు గౌడ్, బిక్షపతి, వెంకట్ రెడ్డి, దాసు, బ్రహ్మానంద చారి, ప్రభాకర్, అజమ్, మెట్ల శ్రీను, తేరాల శ్రీనివాస్, మజ్జీ శ్రీనివాస్, నాని, హనుమంతు, డాక్టర్ నరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజేష్, సభ్యులు హరి నారాయణ, వంగరి విష్ణు, భూదే రాజశేఖర్, మురళి, నరసింహులు, రవి, శివశంకర్, మల్లేష్, లక్ష్మీనారాయణ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం







**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 365 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 105, విద్యుత్ శాఖ కు సంబంధించి 58, ఎస్సీ సంక్షేమ శాఖ కు సంబంధించి 42, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 29, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 26, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 22, ఇతర శాఖలకు సంబంధించి 83 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం ప్రారంభమైన “ ప్రవాసీ ప్రజావాణి “ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి లు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై బొల్లారం పోలీసుల దాడి

## 9మంది పేకాటరాయుళ్ళ అరెస్టు...14 వేల నగదు,8 బైక్ లు, 3ఫోన్లు స్వాధీనం

**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి** పేకాట స్తావరంపై బొల్లారం పోలీసుల దాడి చేసారు. గురువారం రాత్రి సమయంలో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజిపల్లి సర్వే నెంబర్ 181 పక్కనే ఉన్న గుట్టపైన అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఆ ప్రాంతంలో పోలీసులు దాడిచేసారు. ఈ దాడిలో 14 వేల రూపాయల నగదు, 8 బైక్ లు, 3 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని 9 మందిని అరెస్ట్ చేసామని పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో ఎసై ధశరథ్, రాములు, ఏఎసై యాదయ్య, కానిస్టేబుళ్ళు జైపాల్, సంజీవ్ ఉన్నారు.



# పటాన్ చెరులో కొండా లక్ష్మణ్ బాపూజీ ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్




**పటాన్ చెరు – నవభూమి ప్రతినిధి** ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలి, మలి దశ పోరాటాల్లో కీలక పాత్ర పోషించడంతోపాటు తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. పటాన్ చెరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను తెలియజేయాలన్న లక్ష్యంతో పటాన్ చెరు బస్టాండ్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతి త్వరలో విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, వేముల రమేష్, రఘు రాములు, సునీల్, జగదీష్, శ్రీ రామ్, అశోక్, కృష్ణ, లక్ష్మణ్, కృష్ణ, సదానంద, ప్రసాద్, రాజు స్టీల్, సతీష్, నామ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కై ఉద్యమించాలి

■ గూడు ఐలయ్య






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నవభూమి ప్రతినిధి)** ఉద్యమాల కొండ కొండ లక్ష్మణ్ బాపూజీ : ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్టలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాబుజి జయంతి సంధర్భంగా పూల మాలాల. వేసి నివాళు లర్పించారు కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకులలో కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ రెసిడెన్సి పైజాతీయ జెండా ఎగురవేసి సంచలం సృష్టించారు నిజాం సంస్థానంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి,చాకిరి విముక్తి కోసం కొనసాగిన సంగ్రమంలో జనానికి అండగా నిలిచారు వారిచ్చిన జై తెలంగాణ నినాదం ప్రజలను జాగృతం చేసింది రెండు దఫాలుగా మంత్రిగా ఉప స్పీకర్గా సేవలుఅందించారు ములికి ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమముల ను ముందు ఉండినడిపించారు కార్మికులను చేనేత వృత్తుల దారులను ఉద్యమం నడిపించి సహకార సంఘాలను స్థాపించారు బీసీలను సమీకరించి రాజ్యాధికారంలో బీసీలకు వాటకావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మీద హ్యాండ్లూమ్ టెక్స్టైల్ యూనివర్సిటీని పేరు పెట్టడం ఉద్యమకారులను గుర్తించారు. ఉద్యమకారులకు మరణం ఉండదని నిరూపించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కార్యనిర్వాక అధ్యక్షులు ఏం జనార్ధన్ నేతరాజ్ కమల్ దత్తాత్రేయ నేతగారు మురళి టి రాము నగేష్ నేత డి వెంకటేష్ నేత రాము నేత రాజేష్ నేత పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు పాల్గొని జయంతిని ఘనంగా నిర్వహించారు

# నిథంలో సంబరంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

■ పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి–** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ నిథం– లో నిర్వహించిన వేడుకల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. యువ టూరిజం క్లబ్స్ ద్వారా తెలంగాణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పర్యాటకంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పనలో విశేష కృషి చేసిన మహబూబ్ నగర్, వరంగల్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, పర్యాటకులకు ఆతిథ్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న రెస్టారెంట్, హోటల్ నిర్వాహకులకు మంత్రి అవార్డులను అందజేశారు.

విద్యార్థినిలు, కళాకారులు పరదర్శించిన శివప్రియం, కాకతీయం, కూచిపూడి, పేరిణి నృత్య రూపాలు ,ఆకట్టుకున్నాయి. దేశభక్తి, తెలంగాణ ప్రగతి, పర్యాటక ప్రదేశాలను తెలియజేస్తూ ఆలపించిన ప్రత్యేక గీతాలు, నాటికలు, పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. నృత్యాలు చేసిన విద్యార్థులను, కళాకారులను మంత్రి జూపల్లి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,




స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, పర్యాటక , సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ ఇలా త్రిపాఠి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బాక్సర్ నిఖత్ జరీనా, షూటర్ ఈషా సింగ్, సింగర్ సాకేత్ , తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డు 30న స్టాక్ విభజన పరిశీలన

Sudarshan Pharma

**హైదరాబాద్, 27 సెప్టెంబర్ ( నవభూమి):** కెమికల్ ఫార్మాస్యూటికల్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ పేరు సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్, కంపెనీ ఈక్విటీ షేర్ల సబ్–డివిజన్/స్ప్లిట్ ప్రతిపాదనను పరిశీలించేందుకు 2024 సెప్టెంబర్ 30న తమ బోర్డు సమావేశమవుతుందని ప్రకటించింది. ప్రస్తుతం ముఖ విలువ రూ. బోర్డు నిర్ణయించే విధంగా ఒక్కొక్కటి 10/–. ఇటీవల, కంపెనీ ఒక కొత్త అనుబంధ సంస్థ "సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్"ను చేర్చింది. అనుబంధ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం. ఇతర విభిన్న ఉత్పత్తుల మధ్య. అంతకుముందు, జూలైలో, కంపెనీ ప్రమోటర్లకు కన్వర్టిబుల్ వారెంట్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ ఆమోదం తెలిపింద. మెహతా, సచిన్ బీ. మెహతా నేతృత్వంలో, సమిష్టిగా 25 సంవత్సరాల పరిశ్రమ అనుభవాన్ని కలిగి ఉన్నారు, స్పిల్ స్పెషాలిటీ కెమికల్స్ బల్క్ డ్రగ్స్లో బలమైన పునాదిని ఏర్పాటు చేసింది. సమగ్ర రసాయన ఔషధ కంపెనీని సృష్టించడం కోసం వారి దృష్టి సంస్థ యొక్క వృద్ధికి ఆజ్యం పోసింది విశ్వసనీయత ఆవిష్కరణల కోసం ఖ్యాతిని నిర్మించింది.

## 30న స్టాక్ స్ప్లిట్‌ను పరిగణనలోకి తీసుకునే

# పిసి జ్యువెలర్స్ లిమిటెడ్ బోర్డు

PCJ

**హైదరాబాద్, 27 సెప్టెంబర్(నవభూమి):** భారతదేశంలో ప్రముఖ, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ చైన్‌లలో ఒకటైన పిసి జ్యువెలర్ లిమిటెడ్, భారతదేశంలో అగ్రగామిగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ గొలుసులలో ఒకటి, దాని బోర్డు సెప్టెంబర్ 30న సమావేశం కానుందని ప్రకటించింది. రూ.10/– ముఖ విలువ కలిగిన ప్రస్తుత ఈక్విటీ షేర్ల యొక్క ఉప–విభాగం / విభజన, డైరెక్టర్ల బోర్డు ద్వారా నిర్ణయించబడుతుంది కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు ఉంటుంది. ఇటీవల, కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ ("ఓటిఎస్") ప్రతిపాదనకు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తన ఆమోదాన్ని తెలియజేసినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఓటిఎస్ ని ఎంచుకుంది. ఆమోదించబడిన ఓటిఎస్ యొక్క నిబంధనలు షరతులు సెటిల్మెంట్ కింద చెల్లించవలసిన నగదు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల తనఖా పెట్టిన ఆస్తులు మొదలైనవి. ఇంకా, ఆదాయపు పన్ను శాఖ నుండి రూ. 67.54 కోట్ల వాపసు సెప్టెంబర్ 06న తన ఖాతాలో జమ చేయబడిందని కంపెనీ నివేదించింది. ఇంతకుముందు, కంపెనీ క్యూ1ఎఫ్ వై25 కోసం ఒక నక్షత్ర మలుపు కథనాన్ని నివేదించింది. కంపెనీ తన కస్టమర్ ట్రస్ట్ గుడ్‌విల్‌ను తిరిగి పొందడం ప్రారంభించింది, దీని ఫలితంగా దాని టాప్‌లైన్ లాభదాయకతలో విపరీతమైన వృద్ధి ఏర్పడింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లీడ్ బ్యాంక్) కూడా కంపెనీకి వ్యతిరేకంగా ఐ బి సి సెక్షన్ 7 ప్రకారం కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించాలని కోరుతూ గౌరవనీయమైన ఎన్సీఎల్టీ, ఢిల్లీ ముందు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఏప్రిల్ 30, 2024 నాటి తన ఆర్డర్‌ను అనుసరించి గౌరవనీయులైన ఎన్సీఎల్టీ, ఢిల్లీ ద్వారా ఉపసంహరించబడిన పిటిషన్‌ను పారవేసారు. అందువల్ల కంపెనీ తన వ్యాజ్య సమస్యలు త్వరలో తీరిపోతాయని నమ్మకంగా ఉంది ఇప్పుడు వృద్ధి పథంలో పయనించడానికి ముందుకు సాగుతోంది. లాభదాయకత. రూ.2705 ??కోట్ల వరకు నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపిందని గతంలో కంపెనీ ప్రకటించింది. పూర్తిగా కన్వర్టిబుల్ వారెంట్ల యొక్క ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా, ఇష్యూ ధర రూ. 56.20. ఐ సి డి ఆర్ నిబంధనలకు అనుగుణంగా వారెంట్‌కు

# కలకలం సృష్టించిన సెల్ఫీ వీడియో ఆత్మహత్య

## స్నేహితులు మోసం చేశారని భార్యకు సెల్ఫీ వీడియో పంపి చెరువులో దూకి ఆత్మహత్య

## కేసు నమోదు చేసిన కెపిహెచ్బి పోలీసులు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27, (నవభూమి ప్రతినిధి) :** నమ్ముకున్న స్నేహితులు మోసం చేశారని భార్యకు సెల్ఫి వీడియో పంపి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కలకలం సృష్టించింది. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకుల్ ప్లాట్స్ వెంకటరమణ కాలనీకి చెందిన డి, రాజేష్(32) స్నేహితుల కారణంగా మోసానికి గురయ్యానని ప్రగతి నగర్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.రాజేష్ ఈ నెల 25న ఉదయం స్థలం విషయంలో స్నేహితులను కలవాలని వెళ్లాడు. ఆరోజు రాత్రి వరకు రాకపోవడంతో భార్య ఫోన్ చేయగా మద్యం మత్తులో మాట్లాడాడు. మరోసారి ఫోన్ చేస్తే వీడియో పంపాను చూడమని చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఇద్దరు స్నేహితులు వినయ్, శ్రీనివాస్ లు మోసం చేశారని, ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ ను చెరువు పక్కన పడేసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబం గడవని కారణంగా రాజేష్ కు అప్పులు అవ్వడంతో వాటిని తీర్చలేక తన ప్లాటును స్నేహితులకు రిజిస్ట్రేషన్ చేయించాడు. రిజిస్ట్రేషన్ అయినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా..ఇద్దరు స్నేహితులు రాజేష్ ను మోసం చేసి ఇబ్బందులకు గురి చేశారు. దీంతో మానసికంగా కృంగిపోయిన రాజేష్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజేష్ స్నేహితులైన వినయ్, శ్రీనివాసు లను విచారించగా రాజేష్ ను మోసం చేసినట్టు తేలిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రం పటానికి పూల వేసి, నివాళులు అర్పించిన వైస్ చైర్మన్ పద్మారావు,కమిషనర్ సత్యనారాయణ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ తుడుము పద్మారావు మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు మున్సిపల్ ఆఫీసు నందు ఆయన పటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు., ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్ సునంద, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు

# శ్రీ భాస్కర స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హే సేవా పక్షోత్సవాలు

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 27:** దేశవ్యాప్తం గా నిర్వహిస్తున్న స్వచ్ఛత హే సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూలు కరస్పాండెంట్ బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది,విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమమును నిర్వహించారు.విద్యార్థులు పాఠశాల పరిసరాల పరిశుభ్రత,పాఠశాల సమీపంలోని గ్రామ వీధులను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. సమీప పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించి,ముళ్ళ కంపలను తొలగించారు. ఎగుడు,దిగుడుగా ఉన్నటువంటి పరిసరాలు సరి చేయడం లాంటివి చేపట్టారు.పరిశుభ్రతపై పౌరులను చైతన్యం పరచడం,నిల్వ ఉన్న మురుగు నీటి వల్ల వచ్చే వ్యాధుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా మొక్కల పెంపకం,

# నార్సింగిలో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

## సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్













**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 27 (నవభూమి ప్రతినిధి)–** హైదరాబాదు నగరంలోని నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు.ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 21 స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు.ఈ ఆదివారం రోజు హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.

# రవీంద్ర భారతిలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** శుక్రవారం రోజున రవీంద్ర భారతిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ , ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ ,వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,ఓబీసీ జాతీయ నాయకులు జాజులా శ్రీనివాస్ గౌడ్ ,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి తదితరులు కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రులు

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ,వర్ధంతి లకు నివాళులు అర్పిస్తూ వారి స్ఫూర్తి ,వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియాలని ఈ వేడుకలు జరుకుపుంటున్నం డిల్లి వేదికగా తెలంగాణ రావాలని నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు చైతన్యం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం పోరాడి దేశంలో విలీనం అయినా తరువాత 1952 లో జరిగిన మొదటి ఎన్నికల్లో విజయం సాధించారు రాష్ట్రం ఏర్పడే వరకు ఏ పదవులు తీసుకొనని తృణప్రాయంగా వదిలేశారు మలిదశ ఉద్యమంలో తన ఇళ్లు నే కార్యాలయం చేశారు ఆయన అంతిమ సంస్కరాలకు కూడా గత ముఖ్యమంత్రి రాలేదు కొండా లక్ష్మణ్ బాపూజీ కి మనమంతా సముచిత గౌరవాన్ని ఇచ్చుకుంటున్నం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీనవర్గాల మంత ఐక్యంగా ఉండాలి చిరాగ్ పాశ్వాన్ కూడా బీసీ కుల గణన జరగాలని చేప్తున్నారు రాహుల్ గాంధీ కోరిక కుల గణన చేసి తీరుతాం జాతీయ హాండ్లమ్స్ అండ్ టెక్స్ టైల్స్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం పద్మశాలి ల సంఖ్య మా దగ్గర ఎక్కువ ప్రజాప్రతినిధులు కావాలంటే ఐక్యంగా ఉండాలి మహిళా సంఘాలు ,విద్యార్థి సంఘాల అన్ని చట్ట సభల్లో అడుగుపెట్టడానికి ఐక్యంగా ఉండాలి క్రమశిక్షణ తో నిజాయితీగా పనిచేస్తే పదవి వస్తది తెలంగాణ పార్లమెంట్ సభ్యుడుగా ఎన్నికైన తరువాత మేమంతా ఐక్యంగా ఉండి డిల్లీలో మా గొంతు వినిపించామ్ చట్టసభ ఆర్టికల్ 3 రాజ్యాంగం ద్వారా తెలంగాణ ఏర్పడింది దేశంలో బాపూజీ ఎట్లానో తెలంగాణ లో కొండా లక్ష్మణ్ బాపూజీ అట్లా బలహీన వర్గాలకు సంబంధించిన అన్ని కులాలు ఏకమై చట్టసభలో ప్రతినిధ్యం పెరగాలి జయంతి వేడుకలతో పాటు వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా చేస్తాం చేనేత కార్మికులకు ఎలా ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుంది ప్రభుత్వం రాగానే జీవో 1 ద్వారా ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలు చేనేత దగ్గర కొనాలి అని మనం సింథటిక్ బ్యాన్ చేసి చేనేత వస్త్రాలు వాడాలి చేనేత కార్మికులకు ఉపాధి కోసం అనేకరకాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది కేంద్ర ప్రభుత్వం వస్త్రాల మీద జీఎస్టీ విధించింది పద్మశాలి ప్రజానీకం అంత ఐక్యం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది

# పర్యాటక స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలి











**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 27:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో "స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమంలో భాగంగా పర్యాటక స్థలాలను పరిశుభ్రంగా ఉంచటం, కార్యక్రమంలో భాగంగా దుండిగల్ వార్డులో గల శ్రీ సుందర చైతన్య ఆశ్రమం వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టినారు, అక్కడ వచ్చిన వారికి ప్లాస్టిక్ బ్యాన్ గురించి వివరిస్తూ ప్లాస్టిక్ వస్తువులు కవర్లు వాడొద్దని అందరికి సూచించడం జరిగింది, అదేవిధంగా చెత్త డస్ట్ బిన్ లో వేయాలని, ఆశ్రమంలో ఉత్పత్తి అయిన తడి చెత్తను కంపోస్ట్ , పొడి చెత్తను రీసైక్లింగ్ ఉపయోగించాలని అక్కడ వివరించడం జరిగింది, అదేవిధంగా అన్ని వార్డులలో జవాన్లు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి స్వచ్ఛ ఆటోకి ఇవ్వాలని వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కమిషనర్ కే సత్యనారాయణ రావు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్, వార్డ్ ఆఫీసర్లు రవీందర్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# కుల నిర్మూలన అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చాలి

**టేకులపల్లి సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి :** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధ సమాజ్ 152 వ ఆవిర్భావ దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ, సమాజం ఎంత అభివృద్ధిని సాధిస్తున్నప్పటికి సమాజంలో ఇప్పటికి కుల వివక్షత తీవ్రంగానే ఉన్నది. వేల సంవత్సరాల నుండి అస్పృశ్యత వ్యవస్థని కాపాడుకుంటూ బ్రాహ్మణీయ భావజాల వ్యవస్థ అంటరానితనంని పెంచి పోషిస్తున్నారు. మనుషుల మధ్య కులం పేరుతో తారతమ్యాలను సృష్టించి కొద్ది శాతం ఉన్న కొన్ని కులాలు పెత్తనం చేస్తున్నాయి. వీటికి తోడుగా కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి వివక్షతను మరింతగా పెంచి పోషిస్తుంది. విద్యాలయాల్లో కుల, మత తత్వాలను పెంచి పోషించే విధంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థుల బుర్రల్లోకి వారి భావజాలను ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాలయాల్లో కావాల్సింది అసమానతలతో కూడిన నూతన విద్యా విధానం కాదని ప్రజలందరూ సమానమే ..

# హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో హెచ్‌సిఎల్ త్వరలో కొత్త క్యాంపస్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో హెచ్‌సిఎల్ త్వరలో కొత్త క్యాంపస్ ప్రారంభిస్తోంది. ఇందులో అదనంగా 5 వేల మంది ఇంజనీర్లకు ఉద్యోగాలను కల్పించనుంది. శుక్రవారం సచివాలయంలో హెచ్సీఎల్ టెక్నాలజీస్ ఛైర్ పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు, విద్యా వనరులను విస్తరించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో హెచ్సీఎల్ భాగస్వామ్యం ఉండాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువకులకు ప్రయోజనం చేకూర్చే నైపుణ్యాభివృద్ధికి హెచ్‌సిఎల్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్సీఎల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హెచ్‌సిఎల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని అన్నారు. హెచ్సీఎల్ వ్యూహాత్మక భాగస్వామ్యం యువతకు ఉద్యోగాలను కల్పించటంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలను నేర్పించి సాధికారత కల్పించేందుకు చేపట్టే కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని రోష్ని నాడార్ అన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక సామర్థ్యాలను పెంపొందిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వంతో తమ కంపెనీ భాగస్వామ్యం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి అభ్యాసకులకు సాధికారత కల్పిస్తుందని అన్నారు. ఔత్సాహిక సాంకేతిక నిపుణులను తయారు చేస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్శిటీతో పాటు హెచ్‌సిఎల్ విద్యా కార్యక్రమాలను తెలంగాణలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలకు విస్తరించే ప్రణాళికలు, దీంతో ఎక్కువ మంది లబ్ధి పొందుతారనే ఆలోచనలను కూడా ఈ సమావేశంలో పంచుకున్నారు. రెండేండ్ల కిందట తమ నైపుణ్య విభాగం ని ప్రారంభించింది. దీంతో దేశీయ భాషల్లో సాంకేతిక కోర్సులను అందిస్తోంది. ప్రధానంగా సాంకేతిక విద్యలో భాషా అవరోధాలు తొలిగించేందుకు కృషి చేస్తోంది.











# మతోన్మాద కార్పొరేట్ శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

■ **ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్**



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 27 :** నాడు సామ్రాజ్యవాదుల్ని భగత్ సింగ్ గడగడలాడించారని, నేడు మతోన్మాద, కార్పొరేట్ శక్తులు దేశాన్ని కబళిస్తున్నాయని యువత అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయ నంద్ కోరారు. భారత దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్ని గడగడలాడించి వారి గుండెల్లో నిద్రించిన విప్లవ యోధుడు భగత్ సింగ్ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన నిర్మాణ కమిటీ కన్వీనర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. అటువంటి మహోన్నత యోధుడు భగత్సింగ్ జయంతి వేడుకల్లో యువత పాల్గొనడం సంతోషకరం అన్నారు. రాజగురు, సుఖదేవ్ లను మనం స్మరించుకోవాలన్నారు. ఎంతో మంది త్యాగాలతో తెచ్చుకున్న స్వతంత్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం నేటి యువతపై ఉందన్నారు. ఆనాటి త్యాగదనుల పోరాటయోధుల జీవితాలను అధ్యయనం చేయాల్సిన అవసరం యువతకు ఉందన్నారు. దేశం కోసం, దేశ సౌభాగ్యం కోసం యువత ముందుండి పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఆనాడు తెల్ల దొరల నుండి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న మనం నేడు నల్ల దొరల దోపిడీ నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. భారతదేశంలో కార్పొరేట్ శక్తులు మతోన్మాదులు ఏకమై దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నార న్నారు. మన దేశ లౌకికవాదాన్ని, సార్వభౌమత్వాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ దేశంలో కార్పొరేట్ శక్తులు సాగిస్తున్న ఆర్థిక అరాచకాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు. ఆయన పుట్టినరోజునే దీన్ని ఏర్పాటుకు సన్నాహం చేయటం 2025 మార్చి 23న వర్ధంతి నాటికి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. విగ్రహ ప్రారంభోత్సవానికి అతిరథ మహారథులు రానున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నకేశవరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ సత్తుపల్లి ప్రైవేట్ కాలేజీల అసోసియేషన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జీవి లింగారెడ్డి, గాదే నరసింహారెడ్డి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు%ఇ% సిపిఐ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్ బి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ రాంబాబు, పింగుల సామేలు, రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు షేక్ హమీద్, బొంకూరి అజయ్, రమేష్, దొడ్డకుల గోపాల రావు, మానుకోట ప్రసాద్, టోపీ శీను, మారుతి బాబురావు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఖైరతాబాద్‌లోని ఇందిరా నగర్ కాలనీలో

# ఏర్పాటు చేసిన 'స్వచ్ఛత కి భాగీదారి' కార్యక్రమం

**హైదరాబాద్ , సెప్టెంబర్ 27, నవభూమి ప్రతినిధి–** ఖైరతాబాద్ లోని ఇందిరా నగర్ కాలనీ లో ఏర్పాటుచేసిన 'స్వచ్ఛత కి భాగీదారి' కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. ముందుగా ఇందిరా నగర్ కాలనీ లో పర్యటించి కాలనీ స్థితిగతులను, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యమవుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మన ఇల్లు, మన బస్తి, మన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం పరిశుభ్రంగా స్వచ్ఛతతో సురక్షితంగా ఉండాలని అన్నారు. మన హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని, స్వచ్ఛ సురక్షిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ ను వినియోగించరాదని, పూర్తిగా నిషేధించినప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. మన పని మనం చేసినప్పుడే ప్రభుత్వ మద్దతు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. స్వయం సేవ పరిశుభ్రత సేవ ద్వారా చేయాలని, స్వచ్ఛత దేశ సేవలో ఒక భాగమన్నారు. సమాజాభివృద్ధికి స్వచ్ఛత కార్యక్రమం అవసరమని, శుభ్రం చేయాల్సిన, శుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకత అందరిదని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ఒకరి నుండి ఒకరికి అవగాహన కలగాలని, అందరినీ జాగృతం చేయాలని కోరారు. ఇందిరా నగర్ కాలనీ స్వచ్ఛతతో సుందరంగా తీర్చిదిద్దితే కాలనీ ప్రజలు సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. ఇందిరా కాలనీ ఇతర బస్తీలకు మార్గదర్శకం కావాలని, అందుకు అందరూ సహకరించాలని గవర్నర్ కోరారు. గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ... రాజ్ భవన్ కు సెక్రటేరియట్ కు చాలా దగ్గరగా ఉన్న ఈ కాలనీని స్వచ్ఛతలో అభివృద్ధి సాధించేలా గవర్నర్ ఇందిరా నగర్ కాలనీ ని దత్తత చేసుకున్నారని తెలిపారు. కాలనీ స్వచ్ఛతతో పాటు కాలనీలోని ప్రతి ఇంటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గవర్నర్ కార్యాలయం నుండి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇందిరా నగర్ కాలనీలోని ఇంటింటికి వచ్చి ఏ సమస్యలు ఉన్నాయన్నది తెలుసుకుని, కుటుంబ స్థితిగతులపై వివరాలు సేకరించి, ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో ఆ దిశగా, ప్రతి ఇంటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. రానున్న ఆరు నెలల్లో కాలనీ రూపురేఖలు మారాలని, స్వచ్ఛతకు మరో పేరుగా ఉండాలన్నారు. ఆ దిశగా కాలనీవాసులు కృషి చేయాలని కోరారు. అంతకుముందు గవర్నర్ అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వాలంటీర్లు ఫ్లాష్ మాబ్ పర్ఫామెన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, శానిటేషన్ సిబ్బంది, కాలనీ ప్రజలు, మహిళలు, ఎన్జీవోలు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





















# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- **కొండ లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం**
- **తహసిల్దార్ రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్**

**మణుగూరు సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమితి సింగారం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు ఏర్పాటుచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులుగా మణుగూరు ఎమ్మార్వో , రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమైనవి అని తొలిదశలో స్వతంత్ర పోరాటం లోనూ మలిదశలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని అలాగే తెలంగాణా పోరాటంలోనూ తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహా త్యాగశీలి అని కొనియాడారు. అలాంటి మహానుభావుడి సేవలను గుర్తు చేసుకోవాలని వారి త్యాగాల పరితమే మనం ఈరోజు అనుభవిస్తున్నామని అన్నారు. తహసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. తన పదవిని అలాగే ఇంటిని సైతం త్యాగం చేసిన మహానేత అని అన్నారు.నేటితరం పిల్లలకు ఆనాటి మహానుభావుల త్యాగాలను తెలియజేయాలని నేడు మనం ఈరోజు స్వేచ్ఛ వాయువును పిలుస్తున్నామంటే వారి పోరాట పట్టిమ, వారి ప్రాణ త్యాగాలే కారణమని అన్నారు. నేటి తరం పిల్లలు సైన్సు టెక్నాలజీ అంటూ చరిత్రను వదిలేస్తున్నారని చరిత్రను కూడా వాటితో సమానంగా చూడాలని అన్నారు. ఆనాడు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహానుభావులు ఎందరో త్యాగదనుల ఫలితమే మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నాం కాబట్టి వారు త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఏర్పాటుచేసిన పద్మశాలి సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమైనవి అని ఆనాడు తెలంగాణ రజాకారుల పరిపాలనలో ఉండేదని దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణకు మాత్రం 13 నెలల తర్వాతనే స్వతంత్రం వచ్చిందని అన్నారు. తెలంగాణలో బ్రిటిష్ పరిపాలన లేదన్నారు తెలంగాణలో రజాకారుల పరిపాలనలో ఉండేదని అని



అన్నారు. రజాకారుల పోరాటంలో అనేకమంది తెలంగాణ కోసం అమరులైనారని వారి ప్రాణ త్యాగలే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామని అలాంటి చరిత్రలు కలిగిన మహానుభావులను మనం గుర్తు చేసుకోవాలని మన తర్వాత తరాలకు కూడా తెలియపరచాలని అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుల సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.